క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 23న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. హంటర్ రోడ్డులోని టెంపుల్ ట్రీ విల్లా, కనకదుర్గ కాలనీ, వాసవి కాలనీ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అన్నపూర్ణ క్యాంటీన్ ప్రారంభం

న్యూశాయంపేట: కరీమాబాద్ ఉర్సు దర్గా ప్రాంతంలో ఐదు రూపాయల భోజనం అందించే అన్నపూర్ణ క్యాంటీన్‌ను రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, నగర కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే, కార్పొరేటర్లు పాల్గొన్నారు. అధికార కార్యక్రమంలో ప్రొటోకాల్ పాటించలేదని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆరోపించారు.

మెట్లబావి పనుల పరిశీలన

ఖిలా వరంగల్: ప్రసిద్ధి చెందిన రాణిరుద్రమ దేవి స్నానాల బావి (మెట్ల బావి)ని మున్సిపల్ ఈఈ శ్రీనివాస్‌రావు బుధవారం సందర్శించారు. కొంతకాలంగా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. నాణ్యతతో కూడిన పనులను శరవేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో రవికిరణ్, రాజు, అంజయ్య పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని కోఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎండీ.ఆసిం ఇక్బాల్‌కు తమిళనాడులోని అన్నామలై యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో పరిశోధకుడిగా కాఫ్ స్పీచ్ సిగ్నల్ అనలసిస్ యూజింగ్ హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ అండ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ ఫర్ రియల్ టైమ్ అస్తమా డిసీజ్ డిటెక్షన్ అప్లికేషన్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి ఇక్బాల్‌కు అన్నామలై యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ దేవరాజన్ పర్యవేక్షణలో ఇక్బాల్ తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

సోషల్ మీడియాతో జాగ్రత్త

హన్మకొండ అర్బన్: సోషల్ మీడియాపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని షీ టీం ఎస్సై విద్యాసాగర్ సూచించారు. నగరంలోని శ్రీనివాస్ గురుకుల్ పాఠశాలలో షీ టీం, భరోసా సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాకు బానిస కావొద్దని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ చిదురాల సోమరత్నం, ప్రిన్సిపాల్ పాల యుగంధర్, ఉపాధ్యాయులు వినయ్ కుమార్, విజయ్, రజినీకాంత్, ప్రసాద్, హఫీసా పాల్గొన్నారు.

బాలరాముడి వార్షికోత్సవం



వరంగల్: అయోధ్యలోని రామాలయంలో బాలరాముడి ప్రతిష్ఠ జరిగిన ఏడాది పూర్తైన సందర్భంగా వరంగల్ అబ్బనికుంటలో అబ్బనికుంట సంక్షేమ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు వీరప్రసాద్, తోట రవీందర్, చంద్రమౌళి, శ్రీనివాస్, మార్గం జనార్దన్, ఇప్పకాయల మురళి, ప్రవీణ్, క్రాంతి, రాంబాబు, శ్రీనివాస్, వెంకట్, రామకృష్ణ, నాగరాజు, రవి, అశ్విన్ పాల్గొన్నారు.

రామచంద్రస్వామి శోభాయాత్ర

నయీంనగర్: అయోధ్య సీతారామచంద్ర స్వామి ప్రతిష్ఠ ప్రథమ వార్షిరోత్సవం సందర్భంగా కిషన్‌పుర అభయాంజనేయ స్వామి దేవాలయ పూజారి ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో రామచంద్రస్వామి శోభాయాత్రను కిషన్‌పుర వీధుల్లో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో కిషన్‌పుర కాలనీ అధ్యక్షుడు అనంత్ కుమార్, మనోహర్, నందయ్య, శ్రీనివాస్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

గడ్డిమందు తాగిన వారిని కాపాడిన మెడికవర్ వైద్యులు

కాజీపేట అర్బన్: గడ్డి మందు తాగి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఇద్దరు యువకుల ప్రాణాలను కాపాడినట్లు హనుమకొండ హంటర్‌రోడ్డులోని మెడికవర్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ నగరానికి చెందిన రవి, ఏండ్ల వెంకన్న వ్యక్తిగత కారణాలతో గడ్డి మందు తాగగా, కుటుంబ సభ్యులు మెడికవర్‌కు తీసుకొచ్చారు. అత్యాధునిక చికిత్స చేసి వారి ప్రాణాలను కాపాడినట్లు వైద్యులు వివరించారు. సమావేశంలో వైద్యులు శ్రావణ్‌కుమార్ జోగు, లక్ష్మి, దీపక్, ప్రదీప్, రాజన్న, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కాజీపేట: కాజీపేట రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై బుధవారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మూలమలుపు వద్ద జరభద్రం

- పొంచిఉన్న ప్రమాదం
- భయంభయంగా ప్రయాణం
- హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలి




కడిపికొండ రాజీవ్‌గృహకల్ప వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

కాజీపేట అర్బన్: కాజీపేట మండలం కడిపికొండ నుంచి ఉర్సుగుట్టకు వెళ్లే ఖమ్మం బైపాస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న రాజీవ్ గృహకల్ప సముదాయంలోని ములమలుపు వద్ద ప్రమాదం పొంచిఉంది. హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారిని ఆనుకుని కడిపికొండ బ్రిడ్జిపై నుంచి రోజూ వేలాది వాహనాలు వరంగల్, ఖమ్మం, కడిపికొండ, భట్టుపల్లి, అమ్మవారిపేట, ఉర్సుగుట్ట వైపు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈక్రమంలో రాజీవ్ గృహకల్ప ములమలుపు వద్ద ఏపుగా పెరిగిన చెట్లతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. దాంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.

భయంభయంగా ప్రయాణం

నగరవాసులు కడిపికొండ మీదుగా ప్రయాణం అంటేనే జంకుతున్నారు. రాత్రి వేళల్లో వీధి లైట్లు లేక ఎదురుగా వచ్చే వాహనాలను గమనించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల అయోధ్యపురం గ్రామానికి చెందిన తల్లి, కొడుకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా మలుపు వద్ద వారిని ఓ ట్రాలీఆటో ఢీ కొట్టగా తల్లి మృతి చెందింది. వరంగల్‌కు చెందిన ఇద్దరు మిత్రులు బైక్‌పై వెళ్తూ ఎదురుగా వస్తున్న ఆటోను గమనించక ప్రమాదానికి గురయ్యారు. ఇలా రోజూ ఏదోఒక ప్రమాదం జరుగుతూనే ఉంది. ఈక్రమంలో అధికారులు, పాలకులు చర్యలు తీసుకోవాలి.

హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలి

బైపాస్ రోడ్డు మీదుగా ప్రయాణం చేస్తుంటాను. రాత్రి వేళల్లో వీధి దీపాలు లేకపోవడంతో వాహనాల వెలుతులో ప్రయాణం కొనసాగించాల్సి వస్తోంది. మూలమలుపు వద్ద నిత్యం ఏదోఒక ప్రమాదం జరుగుతోంది. వెంటనే హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలి.

\- పెరుగు సురేష్, వాహనదారుడు

నగరం పదేళ్లు అభివృద్ధికి నోచుకోలేదు

- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



హన్మకొండ చౌరస్తా: శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

హన్మకొండ చౌరస్తా: బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో గ్రేటర్ వరంగల్ మహానగరం అభివృద్ధికి నోచుకోలేదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ 10వ డివిజన్ పరిధిలోని బస్టాండ్ హనుమాన్ గుడి నుంచి అలంకార్ జంక్షన్ వరకు రూ.మూడున్నర కోట్లతో నిర్మించనున్న సీసీరోడ్డు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కుమార్‌యాదవ్, మంద రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

నయీంనగర్/కాజీపేట/రామన్నపేట: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, ఈక్రమంలో ఎలాంటి అపోహలు వద్దని, ఇది నిరంతర ప్రక్రియ అని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. 53వ డివిజన్ లష్కర్ సింగారం చర్చిలో, కాజీపేట 63వ డివిజన్ విష్ణుపురి వాటర్ ట్యాంక్ ఆవరణలో, 29వ డివిజన్‌లోని కుంటి భద్రయ్య గుడి వద్ద ఏర్పాటు చేసిన వార్డు సభల్లో ఎమ్మెల్యే నాయిని పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు విజయశ్రీ రజాలీ, జక్కుల రవీందర్ యాదవ్, సోదా కిరణ్, డిప్యూటీ కమిషనర్ జి.రవీందర్, ఆర్డీఓ రమేష్ రాథోడ్, కాజీపేట తహసీల్దార్ భావ్ సింగ్, బంక సరళ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిజన్లను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలి



దీక్ష చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్లు

హన్మకొండ: విద్యుత్ ఆర్టిజన్లను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని టీఆర్వీకేఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మాద దేవేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హనుమకొండ పెద్దమ్మగడ్డలోని ట్రాన్స్‌కో వరంగల్ జోనల్ కార్యాలయం ఎదుట ఆర్టిజన్లు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ ట్రాన్స్‌కో వరంగల్ జోన్ చైర్మన్ బండారి ఐలయ్య, కన్వీనర్ కందికొండ వెంకటేష్ మాట్లాడుతూ రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న తమకు కూడా వారికి వర్తించే సదుపాయాలు, ప్రయోజనాలు కల్పించాలని సూచించారు. దీక్షలో ఆర్టిజన్లు సుంకరి ప్రసాద్, దాసరి జయచందర్, రాజేష్, ఆనంద్, సునీల్, శ్రీకాంత్, మల్లికార్జున్, విజయ్, పరశురాం, రమేష్, సృజన, శ్రీలక్ష్మి, ఇందిర, శ్రీనివాస్, బాలాజీ, శంకర్, మధు, ప్రసాద్, రాజేందర్, రజనీకాంత్, ప్రవీణ్, సదానందం, కుమారస్వామి, రవి, వీరప్పయ్య, సతీష్, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం

కాజీపేట: కాజీపేట రైల్వే జంక్షన్ పరిసర ప్రాంతాల్లో గంజాయి విక్రయించడానికి యత్నిస్తున్న ఇద్దరు యువకులను బుధవారం రాత్రి అరెస్ట్ చేసి వారి నుంచి 4కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సుధాకర్ రెడ్డి తెలిపారు.

హసన్‌పర్తి: బుధవారం వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో 270గ్రాముల గంజాయిని కేయూ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గుండ్లసింగారానికి చెందిన గాదె ఇజ్రైపాల్, బసుకల భాస్కర్, మాదాసి రాఘవ, లావుడ్య నవీన్, వాజ్‌పాయ్ కాలనీకి చెందిన సాయిలును అరెస్ట్ చేసినట్లు ఎస్సై రవీందర్ వివరించారు.

గుట్కా స్థావరంపై దాడులు

ఖిలా వరంగల్: ఓ ఇంట్లో రహస్యంగా నిల్వ చేసిన గుట్కా స్థావరంపై దాడులు చేసి రూ.55,700ల విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రంజిత్‌కుమార్ తెలిపారు. వరంగల్ శివనగర్‌లోని వేముశెట్టి విశ్వనాథంపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

హమాలీలకు పెరిగిన రేట్లు

హన్మకొండ: సివిల్ సప్లై గోదాముల్లో పనిచేస్తున్న హమాలీల కూలీ రేట్లను ప్రభుత్వం పెంచింది. గతంలో హమాలీ యూనియన్‌తో చేసుకున్న ఒప్పందం మేరకు కూలీ రేట్లను రూ.26 నుంచి రూ.29కి పెంచింది. ఈమేరకు ప్రభుత్వం జీఓ జారీ చేయగా, హనుమకొండ గోకుల్‌నగర్‌లోని సివిల్ సప్లై గోదాముల వద్ద హమాలీలు బుధవారం సంబురాలు జరుపుకున్నారు. ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్కురాజు గౌడ్ మాట్లాడుతూ హమాలీలు సమ్మె నోటీసు ఇచ్చి 7 రోజులు సమ్మె చేయడంతో ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చి రేట్లను పెంచుతూ జీఓ జారీ చేసిందని గుర్తుచేశారు.

త్వరలో డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డులు



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

హసన్‌పర్తి: నగరంలోని వంగపహాడ్, పెగడపల్లి, పలివేల్పుల, ఎరగట్టు గుట్ట ప్రాంతాల్లో సుమారు రూ.6.32 లక్షల అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డులను ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. రానున్న మూడేళ్లలో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. తొలుత గ్రామంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రవినాయక్, అరుణకుమారి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, పీఏసీఎస్ చైర్మన్లు మేర్గు రాజేష్, శివరాం, పీఏసీఎస్ మాజీ చైర్మన్ అనిల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సింగురాల్, మాజీ కార్పొరేటర్ కల్పన, మాజీ ఎంపీటీసీ మార్త రవి, మాజీ సర్పంచ్ అనిల్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎవరూ ఆందోళన చెందవద్దని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో భాగంగా హసన్‌పర్తి మండలం పెంబర్తి, బైరాన్‌పల్లి గ్రామాల్లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ కర్ణాకర్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు ఉదయ్‌కుమార్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మదన్, జోరుక పూల, జీవన్‌రెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, చంటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య

హన్మకొండ అర్బన్: మున్సిపల్ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని, వారిని పర్మనెంట్ చేయాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్‌కు కార్మికులు అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయలేదని విమర్శించారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు యాస బాబు, నాయకులు ఎర్ర సరేష్, ఇమ్మడి విద్యాసాగర్, సదానందం, సంగాల రాజు, తిప్పారపు సునీల్, అనుదీప్, మంద సువర్ణ, చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణ అందరి బాధ్యత



సదస్సులో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ గోపి

రామన్నపేట: రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతిఒక్కరూ బాధ్యత వహించాలని మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వరంగల్ డాక్టర్ కాలనీలోని శ్రీ శివాని కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులకు పోలీసులు ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల రోజూ వేలాది మంది దుర్మరణం పొందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బాధిత కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాపోయారు. ట్రాఫిక్, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని కోరారు. కారు ప్రయాణంలో సీట్ బెల్టు, బైక్ ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ కె.సుధీర్‌కుమార్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సుహాసిని

హన్మకొండ అర్బన్: విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ జి.సుహాసిని సూచించారు. వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో జెన్‌పాక్ట్ సంస్థ, టీఎస్‌కేసీ విభాగాల ఆధ్వర్యంలో కమ్యూనికేషన్, స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణను బుధవారం ప్రారంభించి ప్రిన్సిపాల్ మాట్లాడారు. పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, అకౌంటింగ్ స్కిల్స్ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని వివరించారు. జెన్‌పాక్ట్ కార్పొరేటర్ సంస్థ అందిస్తున్న ఈ శిక్షణను విద్యార్థులు సద్వినియోగించుకొని ప్రాంగణ నియామకాలు పొందాలని సూచించారు. జెంపాక్ట్ ప్రతినిధులు మంజులా షిండే, సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు రోజుకు 3 గంటల చొప్పున మొత్తం 60 గంటలు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కామర్స్ విభాగాధిపతి ఏ.సారంగపాణి, టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ పీడీ సుజాత, మెంటార్ ఎండీ రఫీ, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ సురేష్‌బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం.అరుణ, అధ్యాపకులు రాజిరెడ్డి, సమత, హేమలత, మధు, యుగంధర్ పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ



ఖిలా వరంగల్: ప్రజాపాలన సభలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కార్పొరేటర్ ఉమ, అధికారులు

హసన్‌పర్తి: సంక్షేమ పథకాల కోసం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని జిల్లా పరిషత్ సీఈఓ విద్యాలత అన్నారు. 56వ డివిజన్‌లోని జవహర్ కాలనీలో బుధవారం నిర్వహించిన గ్రామసభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దరఖాస్తులు స్వీకరించారు. స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, మణీందర్‌నాథ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

హన్మకొండ అర్బన్: అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని 49వ డివిజన్ కార్పొరేటర్ మానస అన్నారు. సంక్షేమ పథకాల అమలులో భాగంగా డివిజన్‌లో బుధవారం చేపట్టిన వార్డు సభకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి పథకాల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

రసాభాసగా 34వ డివిజన్ సభ

ఖిలా వరంగల్: మండల పరిధి 33వ డివిజన్ శివనగర్‌లోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన ప్రజాపాలన సభ రసాభాసగా మారింది. ఈ సభలో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, క్లస్టర్ ఆఫీసర్ అవినాష్, స్పెషల్ ఆఫీసర్ డీఈ కార్తీక్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, వార్డ్ ఇన్‌చార్జ్ వంశీ, కమిటీ సభ్యులు వేదికపై ఉండి ప్రజల నుంచి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కార్పొరేటర్ అనుచరుడి పెత్తనంపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్లస్టర్ ఆఫీసర్ అవినాష్, స్పెషల్ ఆఫీసర్ డీఈ కార్తీక్ రెడ్డి జోక్యం చేసుకుని ఇరువురిని అక్కడి నుంచి పంపించారు. అలాగే, 32, 38, 43వ డివిజన్లలో వేర్వేరుగా సభలను నిర్వహించారు.

కడిపికొండలో బారులుదీరిన జనం

కాజీపేట అర్బన్: 45వ డివిజన్ కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో జనం బారులుదీరి దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, తహసీల్దార్ భావ్‌సింగ్, మడికొండ ఇన్‌స్పెక్టర్ కిషన్, క్లస్టర్ ఆఫీసర్ దేవ్‌రాజ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

సభకు ఆలస్యంగా వచ్చిన అధికారులు

హన్మకొండ అర్బన్: 30వ డివిజన్‌లో బుధవారం నిర్వహించిన సభకు మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఆలస్యంగా వచ్చారు. దీంతో వారిపై స్థానిక కార్పొరేటర్ రావుల కోమల ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు ప్రజాపాలన దరఖాస్తులు తీసుకొని జాబితాను ప్రకటించారు.

నేడు సభలు జరగనున్న డివిజన్లు

వరంగల్ అర్బన్: గురువారం పలు డివిజన్లలో వార్డు సభలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ప్రజల నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు దరఖాస్తులు స్వీకరించనున్నారు.

కాజీపేట సర్కిల్ పరిధిలో వార్డు సభలు

డివిజన్	ప్రాంతం
10	మచిలీబజార్ కమ్యూనిటీ హాల్
48	దర్గా బస్తీ దవాఖాన
60	టీచర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్
8	కుమార్‌పల్లి జెడ్పీహెచ్ఎస్
2	వంగపహాడ్ గ్రామ పంచాయతీ
44	తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ
55	భీమారం గ్రామ పంచాయతీ
64	మడికొండ గ్రామ పంచాయతీ
కాశిబుగ్గ సర్కిల్ పరిధిలో..	
18	క్రిస్టియన్ కాలనీ అంబేద్కర్ భవన్
21	ఎల్‌బీనగర్ క్రిస్టియన్ గార్డెన్
24	మౌలాలీ మైనార్టీ కమ్యూనిటీ హాల్
27	గోవిందరాజుల గుట్ట దేవాలయం
33	శాంతినగర్
35	ఏసీరెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్
39	ఏకశిల నగర్ గవర్నమెంట్ హైస్కూల్
42	మహిళా స్వశక్తి భవన్
3	పైడిపల్లి గ్రామ పంచాయతీ
15	మొగిలిచర్ల గ్రంథాలయం

పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలి



ఎంఓయూ కుదుర్చుకుంటున్న జయపాల్ రెడ్డి, ప్రొఫెస్ టోయిన్ టొఫాడే

హన్మకొండ: విద్యార్థులు పరిశోధనలపై ఆసక్తి చూపిస్తే భవిష్యత్‌ను చక్కగా తీర్చిదిద్దుకోవచ్చని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ డైరెక్టర్ డాక్టర్ కెవిన్ బెన్ లారెన్స్ అన్నారు. హనుమకొండ విద్యానగర్‌లోని సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాలలో బుధవారం సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అమెరికా న్యూయార్క్‌లోని అల్బానీ కాలేజీ ఆఫ్ ఫార్మసీ అండ్ హెల్త్ సైన్సెస్‌తో సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాల ఎంఓయూ కుదుర్చుకుంది. సదస్సులో డాక్టర్ బెన్ లారెన్స్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు ఇరు కళాశాలలను సందర్శిస్తూ ప్రయోగశాలలో పాలుపంచుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో అల్బానీ కాలేజీ ఆఫ్ ఫార్మసీ అండ్ హెల్త్ సైన్సెస్ ప్రెసిడెంట్ ప్రొఫెస్ టోయిన్ టొఫాడే, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీ దుర్కే, డాక్టర్ ప్రవీణ్ దేవానంద్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

క్యాట్ ఫలితాల్లో ‘శ్రీ చైతన్య’ ప్రభంజనం



క్యాట్ లెవల్ -1 పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులతో స్కూల్ యాజమాన్యం

హన్మకొండ: హనుమకొండ సర్క్యూట్ హౌజ్ రోడ్డు, నక్కలగుట్టలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు క్యాట్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని స్కూల్ జోనల్ కో ఆర్డినేటర్ జి.శివ కోటేశ్వర్ రావు తెలిపారు. గత డిసెంబర్ 10న దేశవ్యాప్తంగా క్యాట్ (నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్ట్) పరీక్ష జరగగా, సర్క్యూట్ హౌజ్ రోడ్డులోని పాఠశాలకు చెందిన 203 మంది విద్యార్థులు క్యాట్ లెవల్ -2లో 154 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి రూ.లక్ష నగదు బహుమతి పొందారని, డిసెంబర్ 8న జరిగిన క్యాట్ లెవల్ -1 పరీక్షకు నక్కలగుట్టలోని బ్రాంచ్‌కు చెందిన 236 మంది విద్యార్థులు హాజరు కాగా, 223 మంది ఉత్తీర్ణులై రూ.46 వేల నగదు బహుమతి గెలుచుకున్నారని ఆయన వివరించారు. పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆ విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు నళిని, సురేఖ, ఇన్‌చార్జ్ నాగేశ్వర్‌రావు, ఐపీఎల్ ఇన్‌చార్జ్ ఉదయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాడాలి

కేయూ క్యాంపస్: విద్యారంగ సమస్యలపై విద్యార్థులు పోరాడాలని ఏబీఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ కోరారు. కాకతీయ యూనివర్సిటీలో ఏబీఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దార సురేష్, కేయూ అధ్యక్షుడు దూడపాక నరేందర్, ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్, బాధ్యులు భరత్, గౌతమ్, గణేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్నేక్ డ్రైవ్‌తో ఒకరికి తీవ్ర గాయాలు

ఖిలా వరంగల్: రహదారిపై స్నేక్ డ్రైవ్, ఓవర్ స్పీడ్‌తో వెళ్తున్న ఓ యువకుడు.. మరో బైక్‌పై వెళ్తున్న వ్యక్తికి ఢీకొట్టి పరారయ్యాడు. దాంతో బైక్‌పై నుంచి రోడ్డుపై పడిపోగా తల, శరీరానికి బలమైన గాయాలైన సంఘటన ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ వద్ద చింతల్ రోడ్డుపై బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం వరంగల్ లేబర్‌కాలనీకి చెందిన ఆకెన సతీష్ ఖిలా వరంగల్‌కు వ్యక్తిగత పనిమీద బైక్‌పై వెళ్లి తిరిగి బయల్దేరాడు. ఈక్రమంలో చింతల్ బ్రిడ్జి నుంచి ఖిలా వరంగల్ మధ్య కోట వైపు ఓ వ్యక్తి ఓవర్ స్పీడ్, స్నేక్ డ్రైవ్‌తో వెళ్తూ ఆకెన సతీష్‌ను ఢీకొట్టగా సతీష్ చేయి, కాలు విరిగిపోగా తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రుడిని 108 వాహనంలో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్స్ జిల్లా కమిటీ ఎన్నిక

హన్మకొండ: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ -143 అనుబంధ తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో బుధవారం జరిగిన యూనియన్ సమావేశంలో జిల్లా కమిటీని రాష్ట్ర నాయకుడు యోగేందర్ ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా బూరం ప్రశాంత్, కార్యదర్శిగా తాళ్లపెల్లి వేణుగోపాల్, కోశాధికారిగా గొర్రె సంజీవ్, ఉపాధ్యక్షులుగా ఇనుగాల కిశోర్, సంపత్, జగదీష్, ఎల్.శ్రీనివాస్, గట్టు రఘు, నల్ల దిలీప్, సుమంత్, జాయింట్ సెక్రటరీలుగా సుధీర్, శ్రీకాంత్, సల్మాన్, రంజిత్, భాస్కర్, రమేష్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా భిక్షపతి, హరినాథ్, రమేష్, తిక్క భిక్షపతి, జక్కుల నాగరాజు, రాజేష్, వంశీ, అమర్, మురళి ఎన్నికయ్యారు. సమావేశంలో నాయకులు బీఆర్.లెనిన్, సీహెచ్.సుధాకర్, రాజ్ నారాయణ, తుమ్మ శ్రీధర్ రెడ్డి, మెండు రవీందర్, మస్కపురి సుధాకర్ పాల్గొన్నారు.